# ఊరూవాడ సీసీ రోడ్లే

- సుమారు 6 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం
- హర్షం వ్యక్తంచేస్తున్న మండల ప్రజలు



శెట్టిపాలెంలో నిర్మించిన సీసీ రోడ్డు



మొల్కపట్నంలో వేసిన సీసీ రోడ్డు

వేములపల్లి, నవంబర్ 11 : గత ప్రభుత్వాల హయాంలో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లు మట్టివి కావడంతో చినుకు పడితే చిత్తడిగా మారేవి. దాంతో వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు నడవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. వాహనాలు సైతం తరచూ ప్రమాదాలకు గురయ్యేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గ్రామాల్లోని అంతర్గత రోడ్లన్నీ సీసీ రోడ్లుగా మార్చడంతో గ్రామస్తుల ఇక్కట్లు తొలగాయి. వేములపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్న పురెడ్డిగూడెం, శెట్టిపాలెం, బుగ్గబావిగూడెం, తిమ్మారెడ్డిగూడెం, మొల్కపట్నం, రావులపెంట, సల్కునూరు, మంగాపురం, రావులపెంట, లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్లు, కామేపల్లి గ్రామాల్లోని అంతర్గత రోడ్లన్నీ స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సహకారంతో సుమారుగా 90శాతం సుమారు రూ.6కోట్లతో పూర్తయ్యాయి.

మిగతా సీసీ రోడ్ల నిర్మాణానికి సైతం అక్టోబర్‌లోనే పూర్తయ్యేలా స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావు చర్యలు తీసుకున్నా ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### సీసీలతో నిర్భయంగా నడుస్తున్నాం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీసీ రోడ్ల నిర్మాణాన్ని చూస్తున్నాం. గత పాలకుల హయాంలో గ్రామాల్లోని అంతర్గత రోడ్లను పట్టించుకోకపోవడంతో చినుకు పడితే చిత్తడిగా మారి నడిచేందుకు వీల్లేకుండా ఉండేవి. సీఎం కేసీఆర్ వచ్చాక గ్రామాల్లోని అంతర్గత రోడ్లను సీసీలుగా మార్చి పక్కా రోడ్లు వేయడంతో ఎలాంటి ఇబ్బంది లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమాలు పేదలకు అందుతున్నాయి.

– దైద జాన్సన్, వేములపల్లి

### మా ఊరికి సీసీ రోడ్లు వస్తయనుకోలె



నాకు ప్రస్తుతం 58 ఏండ్లు. నా జీవిత కాలంలో కాంగ్రెస్, టీడీపీ పరిపాలించినయ్ గానీ ఎప్పుడూ ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించి పనులు చేసిన దాఖలాలు లేవు. పదేండ్ల క్రితం కూడ సీసీ రోడ్డును చూసిన పాపాన పోలేదు. వాన వస్తే మట్టి రోడ్లు బురదమయంగా మారేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ సారు పేదల పక్షాన ఉంటూ గ్రామ గ్రామాన సీసీ రోడ్లు వేసి ఇబ్బంది తీర్చారు.

– అనంతుల శ్రీరాములు మొల్కపట్నం

### దీపావళి సందడి షురూ

రామగిరి, నవంబర్ 11: చీకటిని పారదోలి వెలుగును నింపి విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి. ఈ పండుగ రోజు ప్రజలు నోములు, వ్రతాలు(గౌరీ దేవిపూజ)లు ఆచరిస్తారు. అయితే దీపావళిని పురస్కరించుకుని నల్లగొండలోని స్వీట్ల దుకాణాలు, దీపం ప్రమిదలు విక్రయించే గడియారం సెంటర్, పాతబస్తీ మైసూర్ కాలనీ, ఎన్‌జీ కళాశాల సమీపంలో, ప్రకాశం బజార్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఆదివారం నివాళీలు(నరకచతుర్థి) సోమవారం నోములు ఉండడంతో మార్కెట్‌ల్లో కొనుగోలు దారులతో ఆయా ప్రాంతాలు కిక్కిరిశాయి. మరో వైపు నోములకు సొంత ఊళ్లోకు వెళ్తుండడంతో బస్టాండ్‌లో జనం కిక్కిరిశారు.



నల్లగొండ జిల్లా కేంద్రంలో రామగిరి రోడ్డు పటాకులు కొనుగోలు చేస్తున్న ప్రజలు



ప్రకాశంబజార్‌లో గుమ్మడికాయల కొనుగోలు

నల్లగొండ పెద్ద గడియారం సెంటర్‌లో..





నల్లగొండ : ప్రకాశంబజార్‌లో ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ

## మునుగోడు అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- చండూరులో ఎమ్మెల్యే కూసుకుంట్ల కుటుంబ సభ్యుల ప్రచారం

చండూరు, నవంబర్ 11 : మునుగోడును మరింత అభివృద్ధి చేసుకునేందుకు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సతీమణి అరుణ కోరారు. శనివారం చండూరు పట్టణంలో కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి, కోడలు స్రవంతి, కూతురు రమ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నిక సందర్భంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. గతంలో నిలిచిన అభివృద్ధి పనులను పరుగులు పెట్టించారని, మారు మారు అవకాశం ఇస్తే నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతారని పేర్కొన్నారు. ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. వారి వెంట చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, పార్టీ పట్టణాధ్యక్షుడు భూతరాజు దశరథ, రైతుబంధు సమితి జిల్లా కమిటి సభ్యుడు కోడి వెంకన్న, గ్రంథాలయ చైర్‌పర్సన్ తేలుకుంట్ల రాజకుమారీ శేఖర్, పున్న ధర్మేందర్, బి.వెంకన్న, నగిళ్ల శంకర్ పాల్గొన్నారు.



రాజపేటతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 'సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే కూసుకుంట్లను గెలిపిస్తాయి'

మర్రిగూడ, నవంబర్11 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరో మారు గెలిపిస్తాయని బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారగోని వెంకటయ్యయాదవ్ అన్నారు. ఎమ్మెల్యేగా కూసుకుంట్లను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని రాజపేటతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. నిత్యం ప్రజలమధ్యే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జంపాల జయప్రసాద్, నాయకులు నున్‌సావత్ గోపీ నాయక్, వడ్లకొండ వెంకటేశ్, కేషగోని రామచంద్రంగౌడ్, పందుల యాదయ్య, కుక్కల మహేందర్, పచ్చిపాల రాజు, మహ్మద్ బాబు, రమావత్ నరేశ్‌నాయక్, కొర్ర శ్రీను, రమావత్ లక్షణ్‌నాయక్, వినోద్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



సుంకిశాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 'మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం'

నాంపల్లి : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సుంకిశాల సర్పంచ్ బాశిపాక రాములు అన్నారు. శనివారం మండలంలోని సుంకిశాల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాద లచ్చయ్య, కార్యదర్శి అందుగుల వెంకటయ్య, వార్డు సభ్యులు కాటిక పెద్దమ్మారాములు, ఎస్‌ఎంసీ చైర్మన్ పల్లపు శోభన్‌బాబు, ఎడమ మల్లేశ్ యాదవ్, గోవర్ధన్, వెంకటయ్య, ఎల్లయ్య ఉన్నారు.